క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్



నరసరావుపేట: మున్సిపల్ కమిషనర్‌గా సి.రవిచంద్రారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన జి.రామ్మోహన్ అనంతపురం తాడిపత్రికి బదిలీ అయ్యారు. నూతన కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య మెరుగుదలకు కృషిచేస్తానన్నారు. ఆర్డీవో రజనితో కలిసి పట్టణంలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లలో ఏర్పాట్లను పరిశీలించారు.

ఎస్‌బీఐ సేవలపై అవగాహన

శావల్యాపురం: కారుమంచి గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత బృందం సభ్యులు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకు మేనేజరు కె. రాంబాబు దీనిపై స్పందిస్తూ.. ఎస్‌బీఐ ఖాతాదారులు బ్యాంకు పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు నిబంధనలు పాటించి, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని సూచించారు. ఎస్‌బీఐ యోనో మొబైల్ యాప్‌ను ఖాతాదారులు సద్వినియోగం చేసుకొని, మంచి ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు.

గోనెపూడి వీఏఏ అనిల్‌కుమార్ సస్పెన్షన్

నరసరావుపేట: గోనెపూడి ఆర్బీకేలో విధులు నిర్వహిస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకుడు (వీఏఏ) పగడాల అనిల్‌కుమార్‌ను కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా ఆర్‌బీకేలకు సరఫరా అయిన విత్తనాలు, ఎరువులు రైతులకు అమ్మగా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వ ఏజెన్సీలకు చెల్లించకుండా.. సొంత ప్రయోజనాలకు వాడుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం ద్వారా రాయితీపై అందించే వ్యవసాయ పరికరాలను ఇప్పిస్తామంటూ రైతులను మభ్యపెట్టి వారి నుంచి రూ.లక్షల్లో వసూలు చేసినట్లుగా గ్రామ రైతుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో పనిచేసే ఎవరైనా ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాన్ని సకాలంలో జమచేయకపోయినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సివస్తుందని తెలిపారు.

కొనకంచివారిపాలెంలో పారిశుద్ధ్యానికి అవార్డు



రొంపిచర్ల: స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఉత్తమ పరిశుభ్రత గ్రామ పంచాయతీగా కొనకంచివారిపాలెం ఎంపికై ంది. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఐటీసీ అవార్డులను ప్రకటించింది. అవార్డును గ్రామ సర్పంచ్ పునుగోటి నాసరరావు అందుకున్నారు. ఉత్తమ పరిశుభ్రత గ్రామంగా ఎంపికవటం పట్ల మండలంలోని పలువురు అభినందనలు తెలియజేశారు.

పాఠశాలల్లో ఉచిత సీట్లకు దరఖాస్తు చేసుకోండి

ఎంఈవో వేముల నాగయ్య



మాచర్ల: రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 విద్యా సంవత్సరంలో అన్ని ప్రైవేటు, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యా హక్కుచట్టం 2009 సెక్షన్ 12 ప్రకారం విద్యార్థుల ఆధార్ ప్రాథమిక వివరాలతో అర్హులకు 1వ తరగతిలో 25% ఉచిత సీట్లను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించారని మాచర్ల మండల విద్యాశాఖాధికారి వేముల నాగయ్య చెప్పారు. బుధవారం ఎంఈవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మార్చి 14 వరకు విద్యా హక్కు చట్టం కింద నివాసిత ప్రాంత సమీపంలో ప్రైవేటు, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో అవకాశం కల్పించటం జరిగిందని, దీనిని అన్ని వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో మార్చి 14లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఎంఈవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నేడు శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

రెంటచింతల: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సత్రశాలలోని గంగా మల్లిఖార్జున స్వామి దేవస్థానం ఆవరణలో గురువారం సాయంత్రం 4 గంటలకు సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పెదప్రోలు శంకర్‌రావు బుధవారం తెలిపారు. దేవదాయశాఖాధికారులు, మండల స్థాయి వివిధ శాఖాధికారులు, మాచర్ల ఆర్టీసీ ఏఎస్‌ఐపో మేనేజర్, స్థానిక ప్రజాప్రతినిధులు, దేవస్థాన పాలకవర్గం సంయుక్తంగా మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు.. విజ్ఞాన వికాసానికి దోహదం



వినుకొండలోని పాఠశాలలో.. నమూనాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు



చెంఘీజ్‌ఖాన్‌పేటలో సైన్స్ ఎగ్జిబిషన్

శావల్యాపురం: ప్రాథమిక దశ నుంచే విద్యార్థుల్లో శాస్త్రీయ అంశాలపై అవగాహన పెంపొందించటానికి సైన్సు విజ్ఞాన ప్రదర్శనలు దోహదపడతాయని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి రావిపూడి రమ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీరామా పబ్లిక్ స్కూల్లో జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించారు. వైద్యాధికారితో పాటు ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని ప్రదర్శనను ప్రారంభించారు. విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయటానికి దోహదపడతాయన్నారు. మండల కో–ఆప్షన్ సభ్యుడు దూదెకుల హుస్సేన్, సర్పంచ్ చింతా విజయ్‌కుమార్, పేరంటాళ్ళమ్మ ఆలయ చైర్మన్ వీరాంజినేయులు, నాయకులు జవంగుల బాబు, కరస్పాండెంట్ కేవీఆర్ మోహన్‌చందు, ప్రిన్సిపల్ కె.రత్నకుమారి, డైరెక్టరు కె.అజిత్‌చంద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

వినుకొండ(నూజెండ్ల) : పట్టణంలోని గీతాంజలి స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా వాతావరణ కాలుష్య నివారణ, నీటి శుద్ధీకరణ యంత్రం, కేలిడియోస్కోప్, పెరిస్కోప్, ఇస్రో రాకెట్ వంటి విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రిన్సిపల్ టి.కృష్ణవేణి, కరస్పాండెంట్ వై.ఎల్.కిషోర్ పాల్గొన్నారు. పట్టణంలోని గుడ్‌షెపర్డ్ పాఠశాలలో సుమారు 80 సైన్స్ నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ జి.ఇన్నారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ జి. మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. లయోలా ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో పలు సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. హర్షహైస్కూల్లో జరిగిన వేడుకలకు కౌన్సిలర్ షేక్ షకీలా హాజరయ్యారు. శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఎంఈవో జఫ్రుల్లా పాల్గొన్నారు.

మండలస్థాయి క్విజ్ పోటీలు..

యడ్లపాడు: యడ్లపాడు జెడ్పీ హైస్కూల్లో సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలస్థాయి సైన్స్ క్విజ్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఏపీ కోస్ట్–ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు జరిగాయి. ఆయా పోటీల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ, సొలస జెడ్పీ హైస్కూల విద్యార్థులు ద్వితీయస్థానం, లింగారావుపాలెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు తృతీయస్థానాల్లో నిలిచారు. ముందుగా హైస్కూల్ హెచ్‌ఎం జి.విజయభారతి డాక్టర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. హెచ్‌ఎం విజయభారతీ విజేతలకు మొమెంటోలు, శాస్త్రవేత్త జీవిత చరిత్ర పుస్తకాలు, మెరిట్ సర్టిఫికెట్లు, ప్రోత్సాహక సర్టిఫికెట్లను అందజేశారు. హెచ్‌ఎం ఆధ్వర్యంలో పెన్నులు, స్వీట్లు అందజేశారు. ఆయా పోటీలను పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు జి.రాధ, ఎస్ సులోచన, డి సుధీర్, బి.చిన్నాదేవి, ఎస్.కమలకుమారితో పాటు ఇతర పాఠశాలల సైన్స్ టీచర్లు పాల్గొని పర్యవేక్షించారు.



యడ్లపాడు జెడ్పీ హైస్కూల్లో డాక్టర్ సీవీరామన్ చిత్రపటానికి నివాళి

వేల్పూరులో సైన్స్ దినోత్సవాలు

శావల్యాపురం: వేల్పూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ దినోత్సవ ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మహబూబ్ సుభాని బుధవారం సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళి అర్పించారు. సైన్సు ఉపాధ్యాయురాలు సి.హెచ్ రత్నలత అవగాహన కల్పించారు. విద్యార్థులకు క్విజ్, వక్తృత్వం పోటీలను నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పల్లపాటి శ్రీనివాసరావు, వివేకనంద పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు సంద్రపాటి చలపతిరావు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ డే

వినుకొండ(నూజెండ్ల): జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని నూజెండ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. నోబెల్ గ్రహీత, భారత రత్న సీవీ రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ఆమోదించబడిన ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే జరుపుకుంటామని హెచ్‌ఎం వి.వి.శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులు సైన్స్ ప్రాజెక్ట్ నమూనాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు ఇస్సాక్, పద్మావతి, తిలక్, ప్రకాశ్‌యాదవ్, వి.శ్రీనివాస్ పాల్గొన్నారు. భంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. సైన్స్ ప్రాజెక్టుల నమూనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వి.నరసింహారావు, సైన్స్ ఉపాధ్యాయులు ఎల్.అంజిరెడ్డి, ఎం.అన్నామణి, జి.చిన్నగోవిందు పాల్గొన్నారు.

కొత్త ఆవిష్కరణకు సైన్స్ ఓ దిక్సూచి

యడ్లపాడు: మండలంలోని చెంఘీజ్‌ఖాన్ పేట ఎంపీయూపీ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయులు సంయుక్తంగా రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. వాటిని వివరించారు. హెచ్‌ఎం కేవీ శంకర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సైన్స్ నమూనా ప్రదర్శన

ఘనంగా సైన్స్ డే

నరసరావుపేట ఈస్ట్: కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సైన్ దినోత్సవంలో విద్యార్థులు ఎలక్ట్రికల్ సైకిల్, డ్రోన్, స్మార్ట్ డస్ట్‌బిన్, ప్లాంట్ ఇరిగేషన్ అంశాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ డి.యోగేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. లిటిల్ జెమ్స్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. టైనీటాట్స్ పాఠశాలలో సైన్స్ ప్రదర్శన నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. పాఠశాల డైరెక్టర్లు పాతూరు కోటేశ్వరమ్మ, కరణం శివకుమారి, ఏఓ ఎలవర్తి శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయినులు అనిలా, రమా పాల్గొన్నారు.

సైన్సుపై అవగాహన కలిగి ఉండాలి

చిలకలూరిపేటటౌన్: సైన్సు పట్ల అవగాహన లేకపోవడం వల్లనే ప్రజల్లో మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయని ప్రముఖ సాహితీ విమర్శకులు



సీవీ రామన్ చిత్రపటానికి నివాళి



నూజెండ్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో సైన్స్ డే వేడుకలు

పాల్గొన్నారు. కావూరు జెడ్పీ హైస్కూల్‌లో సైన్సు దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసరావు, సైన్సు ఉపాధ్యాయుడు సీహెచ్ సాంబశివరావు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే

వినుకొండ(నూజెండ్ల) : పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డు మసీదు మాన్యంలోని పుట్టగడ్డ వద్ద టైలర్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ 41వ వార్షికోత్సవం, టైలర్స్‌డే ఘనంగా నిర్వహించారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడి తనయుడు బొల్లా గిరి బాబు పాల్గొని, మాట్లాడారు. అనంతరం అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, టైలర్స్ పాల్గొన్నారు.

నిబంధనల మేరకు చేర్పులు, మార్పులు

బొల్లాపల్లి: ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు ఓటరు చేర్పులు, మార్పులుపై చర్యలు తీసుకుంటామని డీటీ వి.సుధాకర శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం మండలంలో ఫారం –6లు 200, ఫారం –300లు పెండింగ్ లో ఉన్నాయని త్వరలో విచారించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. బీఎల్వోలకు వచ్చిన ఓటరు చేర్పులు, మార్పుల్లో లోపాలు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ ఉంటుందని చెప్పారు. క్లెయిమ్‌లు ఎప్పటికప్పుడు విచారించి, చీఫ్ ఎలక్టోరల్ అధికారి పర్యవేక్షణ, ఆయన ఆదేశాను సారం విచారణ చేపట్టి చర్యలు తీసుకొవడటం జరుగుతుందని డీటీ తెలిపారు. బీఎల్‌ఓలు ప్రతి రోజు వచ్చిన క్లయిమ్‌లు తహసీల్దారు కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

టీడీపీ, జనసేన కూటమి ఓటమే లక్ష్యం



చిలకలూరిపేట: రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి ఓటమి లక్ష్యంగా పనిచేస్తామని నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం అన్నారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. గతంలో ప్రధాన ప్రతిపక్షాలతో ప్రత్యేక హోదా తదితర రాష్ట్ర ప్రయోజనాలకు అవసరమైన ఉద్యమాల్లో పాల్గొన్నట్లు చెప్పారు. అయితే ప్రత్యేక హోదాతో పాటు రాష్ట్రానికి రావాల్సిన అనేక ప్రయోజనాలను కాలరాసిన బీజేపీతో టీడీపీ, జనసేన అనైతిక పొత్తుకు పాకులాడుతున్నాయని, ఆ కూటమి ఓటమి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 15 అసెంబ్లీ, 15 లోక్‌సభ స్థానాలకు నవతరం పార్టీ అభ్యర్థుల జాబితా విడుదల చేశారు.

వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన తహసీల్దారు



వివాదాస్పద స్థల పరిశీలనలో తహసీల్దారు వరకుమార్

నాదెండ్ల: గణపవరం గ్రామంలోని వివాదాస్పద స్థలాన్ని బుధవారం తహసీల్దారు డీవీబీ వరకుమార్ పరిశీలించారు. సర్వే నంబరు 216 గ్రామ కంఠంలో 36.72 యకరాల భూమి ఉంది. ఇందులో సుమారు 30 సెంట్ల ఖాళీ స్థలం ఆక్రమణకు గురయ్యిందని, గ్రామానికి చెందిన ఆవుల సాంబశివరావు 2019లో కోర్టును ఆశ్రయించారు. ఈ స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి విడిపించి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయాలని కోరారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేయడంతో.. తహసీల్దారు వరకుమార్ వీఆర్వో సాంబశివరావుతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఇప్పటికే సుమారు 7 సెంట్ల స్థలంలో ఇంటి నిర్మాణం జరిగిందని, మిగిలిన స్థలం ఖాళీగా ఉందని గుర్తించి, ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతామని తెలిపారు.

భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

నకరికల్లు: ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల వివరాలను ప్రశస్త్ యాప్‌లోనే స్క్రీనింగ్ సర్వే ద్వారా నమోదు చేయాలని ఐఈడీ స్టేట్ కోఆర్డినేటర్ జి.మల్లిఖార్జునరావు తెలిపారు. స్థానిక భవితకేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. విద్యార్థులకు అవలంబిస్తున్న బోధనా పద్ధతులు, హాజరుశాతం, భోజన సామగ్రి, కల్పిస్తున్న వసతులు పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. విద్యార్థి స్థాయిని ఆటపాటలతో బోధన, పరికరాల ద్వారా మాట్లాడడం, వినడం అలవాటు చేస్తారని అన్నారు. అవసరమైన వారికి ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు అందిస్తారని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు భవిత కేంద్రాల ద్వారా కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఏఎల్ఎస్సీ కో ఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు, ఐఈడీ ఉపాధ్యాయులు జయలక్ష్మి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి నూరుశాతం రాయితీ



సూచనలిస్తున్న హార్టికల్చర్ సూపర్‌వైజర్ అమరజ్యోతి, ఏపీవో సుందరరావు, ఈసీ కృష్ణకుమారి

నకరికల్లు: పండ్లతోటలను పెంచే రైతులకు ఉపాధిహామీ పథకం ద్వారా మూడేళ్లపాటు నూరుశాతం రాయితీ కల్పిస్తున్నట్లు హార్టికల్చర్ సూపర్‌వైజర్ ఏ.అమరజ్యోతి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హార్టికల్చర్‌లో భాగంగా ఐదెకరాల లోపు పరిమితితో మామిడి, సపోట తదితర పండ్ల తోటల పెంపకానికి మూడేళ్లపాటు నూరుశాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ఫ్లోరీకల్చర్‌లో భాగంగా 25 సెంట్ల భూమిలో మల్లెతోట పెంపకానికి రెండేళ్లకు గాను రూ.50 వేలు, 25 సెంట్ల భూమిలో గులాబితోట పెంపకానికి రెండేళ్లకు గాను రూ.36 వేలు రాయితీ వస్తుందన్నారు. హార్టికల్చర్ విధానంలో రెండు సంవత్సరాల వరకు అంతరపంటల సాగుకు అవకాశం ఉందన్నారు. అంతరపంటల సాగుకు భూమి దున్నుకునేందుకు రూ.1,600 రైతుకు ఇస్తామని అన్నారు. 25 సెంట్ల విస్తీర్ణంలో మునగతోట సాగుకు రెండేళ్లకు గాను రూ.22 వేలు రాయితీ అందుతుందన్నారు. ఆసక్తిగల రైతులు ఉపాధిహామీ పథకం ఫీల్డ్‌అసిస్టెంట్లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీవో డి.సుందరరావు, ఈసీ ఎం.కృష్ణకుమారి, టి.ఎ.ఎం.గోపికృష్ణ, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

డబుల్‌లైన్ రోడ్డు పనులు పరిశీలన

అమరావతి: అమరావతి–బెల్లంకొండ డబుల్‌లైన్ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరు శంకరరావు ఆదేశించారు. బుధవారం అమరావతి–దిడుగు గ్రామాల మధ్య జరుగుతున్న రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. దిడుగు–అమరావతి మధ్యలో ఉన్న కల్వర్టుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు పనుల్లో భాగంగా కల్వర్టును వెడల్పు చేసి సిమెంట్ రోడ్డు వేయాలన్నారు. పనుల్లో జాప్యం లేకుండా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు.

ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ప్రకృతి వ్యవసాయం జిల్లా మేనేజర్ అమలకుమారి

ముప్పాళ్ళ: ప్రకృతి వ్యవసాయం మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా మేనేజర్ కే అమలకుమారి చెప్పారు. స్థానిక వెన్నెల మండల సమాఖ్య కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ విభాగం, సెర్ప్ విభాగం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై డ్వాక్రా మహిళలకు బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. రానున్న రోజుల్లో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలన్నీ మండల సమాఖ్య అనుసంధానంతో చేయడం జరుగుతుందన్నారు. మండల సమాఖ్య సభ్యులు ప్రకృతి వ్యవసాయంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. మహిళా రైతులందరూ ఈ వ్యవసాయ విధానాలను పాటించాలని తెలిపారు. రసాయన మందులు విచక్షణా రహితంగా వాడటం వలన భూమి ఏ విధంగా నష్టపోతుంది, మన ఆరోగ్యం ఏ విధంగా దెబ్బ తింటుంది అనే అంశాలపై సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం బాలస్వామి, మండల సమాఖ్య అధ్యక్షురాలు రాములమ్మ, ఎన్ఎఫ్ఏ నందకుమార్, మాస్టర్ ట్రెనర్ మధుబాబు, యూనిట్ ఇన్‌చార్జ్ పూజ, గ్రామ సంఘాల ఓబీలు, వెలుగు యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల

కారెంపూడి: మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి తిరునాళ్ల గురు, శుక్రవారాలు రెండు రోజులు జరగనుంది. గురువారం వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబల కల్యాణం, ఆలయ ప్రాంగణంలో ఉన్న శివాలయంలో శివపార్వతుల కల్యాణం జరుగుతుంది. గ్రామస్తులు వీరబ్రహ్మేంద్రస్వామిగోవిందమాంబలకు పూజలు చేస్తారు. శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి.

వైఎస్సార్ సీపీలో చేరికలు

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే బొల్లా



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): కొప్పుకొండ తండా సమీపంలోని చెరువులో తండాకు చెందిన 25 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ కార్యకర్తల పార్టీ అని, కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రానున్న రోజుల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుకొండ గ్రామ సర్పంచ్ కోలా వీరాంజనేయులు, మేరాజోత్ బాబునాయక్, రాజునాయక్, కృష్ణానాయక్, రవీంద్రనాయక్, తులసీనాయక్, భూక్యా రవినాయక్, బాలునాయక్, వాగ్యానాయక్, మూడావత్ రాజు నాయక్, హనుమానాయక్, మంత్రు నాయక్ వీరితో పాటు మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, ఎంపీపీ పగడాల జయశ్రీ వెంకటరామిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండు చెన్నయ్య, మాజీ ఎంపీపీ ములకా రామతులసిరెడ్డి పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన



మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి, ధర్నా చేస్తున్న కార్మికులు

నరసరావుపేట: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు దేపంగి కోటయ్యను విధుల్లో ఉండగా మున్సిపాలిటీ చెత్త ట్రాక్టర్ ఢీకొట్టింది. చికిత్స పొందుతున్న అతను మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. కోటయ్య కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు విధులు బహిష్కరించి, పురపాలక సంఘం కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. మృతుడి కుటుంబానికి రూ.20లక్షల ఆర్థిక సాయం, పారిశుద్ధ్య విభాగంలో పర్మినెంట్ ఉద్యోగం, రెండు సెంట్ల నివేశన స్థలం మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ఎదుట బైఠాయించారు. హామీల అమలు గురించి ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని అధికారులు నుంచి లిఖిత పూర్వక హామీ తీసుకొని విరమించారు. హామీలపై లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి తెలిపారు. మట్టిఖర్చుల నిమిత్తం వెంటనే రూ.15వేలు చెల్లించామన్నారు. మరో రూ.5లక్షలు చెల్లించేందుకు తగిన డాక్యుమెంట్లు అందజేయాలని యూనియన్ నాయకులను కోరామన్నారు. అవి అందజేయగానే మూడురోజుల వ్యవధిలో చెక్కు అందజేస్తామని కమిషనర్ తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాల్మన్, సిలార్ మసూద్, ఏఐటీయూసీ నాయకులు ఉన్నారు.

నేడు వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవం

మిట్టగుడిపాడు(రెంటచింతల): మండలంలోని మిట్టగుడిపాడు గ్రామంలో వేణుగోపాల స్వామి ఆలయంలో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారి 19వ వార్షిక కల్యాణ మహోత్సవం గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు వడ్డమాను రమణాచార్యులు బుధవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు స్వామివారి శాంతి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు.

భ్రూణ హత్యల నివారణపై అవగాహన



ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు

పెదకూరపాడు: అచ్చంపేటలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణాపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 75త్యాళ్ళూరు ప్రాజెక్టు అధికారి స్వర్ణ మాట్లాడుతూ ఆడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వం దిశ చట్టంతో బాలికల సంరక్షణకు పెద్దపీట వేస్తున్నారన్నారు. బాల్య వివాహాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మాణిక్యం, బాలత్రిపురసుందరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



రాజుపాలెం: మండలంలో మార్చి 3వ తేదీన జరుగు పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటకృష్ణకుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంపై సిబ్బందికి అవగాహన సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3వ తేదీన పోలియో కేంద్రాలలో ఐదేళ్లలోపు పిల్లందరికి పోలియో చుక్కలు వేయాలని సూచించారు. మిగిన వారికి 4, 5 తేదీలలో ఇంటింటా తిరిగి పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. మండలంలో 3,865 మంది ఐదేళ్లలోపు పిల్లలు ఉన్నారని వారి కోసం 23 పల్స్ పోలియో బూత్‌లు, ఒక మొబైల్ వాహనం, రెండు రూట్లకు సూపర్‌వైజర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జీవన్‌రావు, ఉషారాణి, రమాదేవి పాల్గొన్నారు.